

మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

## మరోసారి మద్దతు ఇవ్వండి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 5: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కు మద్దతునివ్వాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. సీఎస్ఆర్ ద్వారా మధ్యాహ్న భోజన కార్మికులకు గ్యాస్ సరాఫరా చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని గతంలో ఎన్నో సార్లు కోరినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో విద్యార్థిపై రూ.1.15లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు. మధ్యాహ్న భోజనానికి నూనె కంపెనీల నుంచి జీవో చేసి, ప్రతి పాఠశాలకు సీఎస్ఆర్ నిధుల నుంచి సిలిండర్ అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మనమంతా 25రోజులు కలిసికట్టుగా కష్టపడి పనిచేసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించుకుందామని కోరారు. అనంతరం జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేషకృషి చేసిందన్నారు. వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ, అత్యవసర సమయాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీల ప్రభావం గ్రామాల్లో చాలా వరకు ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్, కేడీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ వీరబత్తిని కమలాకర్, ఆర్ఎంపీ, పీఎంపీ జిల్లా అసోషియేషన్ అధ్యక్షుడు రాజమల్లు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం బాధ్యురాలు గొట్టె దేవేంద్ర ఉన్నారు.




ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సమావేశంలో మాట్లాడుతున్న వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పక్కన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్, తోట ఆగయ్య, చీటి నర్సింగరావు, దరువు ఎల్లన్న

# నమ్మితే గోసపడుతుం

బోయినపల్లి, నవంబర్ 5: 'కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ అంధకారంలోకి వెళ్లడం ఖాయం. ఆరవై ఏండ్ల పాలనలోనే ఏం చేయనోళ్లు? ఇప్పుడేం చేస్తరు? అడ్డగోలు హామీలను నమ్మితే గోసపడుతం.. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని వారికి ఇస్తే కుక్కలు చింపిన ఇస్తరు లెక్క చేస్తరు' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ఆదివారం ఆయన బోయినపల్లి మండలం కొత్తపేటలో ఆయన ప్రచారం చేశారు. మొదట ప్రచార రథంపై ఉన్న ఆయన అక్కడికి వచ్చిన పెద్దసంఖ్యలో ప్రజలను చూసి 'అసలుగింత మంది ఉన్నారంటే నేను ఇక్కడికి రాపోదును. నేను ఇల్లంతకుంట వెళ్తన్న. పక్క నుంచి వెళ్లిపోదామనుకుంటే వేరే దారి లేదు. అందుకే వచ్చిన' అని చెబుతూ నవ్వులు పూయించారు. అనంతరం ఇంటింటా ప్రచారం. రాష్టాన్ని కాంగ్రెస్‌కు అప్పగిస్తే రాబందుల రాజ్యంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీ హయాంలో నిరంతర విద్యుత్ ఎందుకు సరఫరా చేయలేదని ప్రశ్నించారు. రాత్రి సమయంలో రైతులు టార్చిలైట్లు పట్టుకుని పొలాల వద్దకు వెళ్లింది వాస్తవం కాదా.. అని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని పండుగలా చేశారని, 24గంటల కరెంట్, పుష్కలంగా సాగునీరు ఇస్తున్నారని, రైతుబంధు, రైతు బీమా అమలు చేస్తున్నారని కొనియాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం దేశంలోనే ఎక్కడా లేని విధంగా పథలు తెచ్చారని ప్రశంసించారు. నాటి నేటి పాలన ఎలా ఉన్నదో ప్రజలంతా ఆలోచన చేయాలని, కారు గుర్తుకే ఓటేసి కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నర్సింగాపూర్, వెంకట్రావ్‌పల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కోరెం గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్ ఆధ్వర్యంలో 200 మందికిపైగా బీఆర్ఎస్ కార్యకర్తలు మోటర్‌సైకిళ్లతో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జడ్పీటీసీ కత్తెరపాక ఉమాకొండయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, ఆర్బీఎస్ మండల కన్వీనర్ కొనుకటి లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, వైస్‌ఎంపీపీ కొనుకటి నాగయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, 500మంది కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లి మండలం కొత్తపేటలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- కాంగ్రెస్ వస్తే మళ్లీ అంధకారమే
- అరవై ఏండ్ల పాలనలో ఏం చేయనోళ్లు.. ఇప్పుడేం చేస్తరు?
- కేసీఆర్ హయాంలోనే ప్రగతి కాంతులు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- బోయినపల్లి మండలంలో ప్రచారం

### రవిశంకర్ మంచోడు.. గెలిపించుకోవాలి

సుంకె రవిశంకర్ మంచోడు. ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఏమన్నా పడుతడు. మనసులో ఒకటి, బయట మరోటి పెట్టుకుని మాట్లాడే వ్యక్తి కాదు. అలాంటి వ్యక్తిని పోగొట్టుకోవద్దు. మిగిలిన పార్టీల నాయకులు అందుబాటులో ఉండరు. ప్రజలు ఆలోచించి ఓటువేయాలి. ఆయనను గెలిపించుకోవాలి. మీకు ఏమైనా సమస్యలుంటే అందుకు నేను జవాబుదారిని. కేసీఆర్ హయాంలోనే తెలంగాణలో ఆదర్శంగా నిలుస్తున్నది. అభివృద్ధిని పరుగులు పెట్టించి, సంక్షేమాన్ని ఇంటింటికీ చేర్చిన కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలి.

*- వినోద్ కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు*

### అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి



నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలిసినవాడిని. ఎలప్పుడు అందుబాటులో ఉండి సేవచేస్తా. తనకు మళ్లీ పట్టం కట్టండి. ఎక్కడి నుంచో ఓట్ల కోసం వచ్చినవారిని నమ్మితే హరిగోస పడుతాం. మళ్లీ మీ రుణం తీర్చుకునేందుకు ఒక అవకాశం ఇవ్వండి. సీఎం కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగింది. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించండి. కారు గుర్తుకే ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం, తనను మరోసారి గెలిపించండి.

*- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్*



బోయినపల్లి మండలం నర్సింగాపూర్‌లో బీఆర్ఎస్ సభకు హాజరైన గ్రామస్తులు

# పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి

- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పలు గ్రామాల్లో ప్రచారం



పెద్దలింగాపూర్‌లో నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, నవంబర్ 5: అభివృద్ధి కొనసాగాలంటే పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కోరారు. ఆదివారం పొత్తూరు, వంతడుపుల, పెద్దలింగాపూర్, రామోజీపేట, దాచారం, తెనుగువానిపల్లి గ్రామాల్లో రసమయి బాలకిషన్ బైక్ ర్యాలీ ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై పలు గ్రామాల నుంచి యువత బీఆర్ఎస్‌లోకి వస్తున్నారన్నారు. పలు గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దరువు ఎల్లన్న, గడ్డం నాగరాజు, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, వైస్‌ఎంసీసీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్, సర్పంచులు సిద్ధం శ్రీనివాస్, గొడిసెల జితేందర్‌గౌడ్, పొన్నం తిరుపతి, కంకటి మనదనవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- 16, 18 వార్డు ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం

వేములవాడ, నవంబర్ 5: పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. వేములవాడ రాజన్న క్షేత్రం, పట్టణ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని 16, 18 వార్డు ప్రజల ఆత్మీయ సమ్మేళనాన్ని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీడీ కార్మికుల పింఛన్లు, గృహలక్ష్మి పథకం, డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, వార్డు కౌన్సిలర్లు కొండ పావని, కొండ శ్రీలత, సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి రామ్‌చందర్, యాచమనేని శ్రీనివాసరావు, నేతలు కొండ కనకయ్య, కొండ నర్సయ్య, గోపు బాలరాజు, గజ్జల రమేశ్, ముద్రకోల వెంకటేశం, గూడూరు మధు, హైమద్ పాషా, అక్రంపాషా, సంజీవ్, కొండ శేఖర్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ